క్లుప్తంగా

చకచకా బీటీ రోడ్డు నిర్మాణ పనులు



పనులను పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్

పెద్దపల్లిరూరల్: మున్సిపల్ పరిధిలోని రాంపల్లి, చందపల్లి ప్రాంతాల్లో డబుల్‌బెడ్రూం ఇళ్ల వద్ద నిర్మిస్తున్న బీటీరోడ్డు నిర్మాణ పనులు చకచకా సాగుతున్నాయి. డబుల్ బెడ్రూం ఇళ్లను వీలైనంత త్వరగా కేటాయించాలంటూ లబ్ధిదారులు కలెక్టర్ శ్రీహర్షను కలిసి విన్నవించారు. దీంతో మౌలిక వసతులు సత్వరమే కల్పించేలా పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. దీంతో కొనసాగుతున్న బీటీ రోడ్డు పనులను మంగళవారం కమిషనర్ వెంకటేశ్, ఏఈ సతీశ్ పరిశీలించారు.

పోషణ్ పక్వాడాపై అవగాహన

రామగుండం: విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు ఆహార పద్ధతులు, యోగా, జీవన విధానంలో మార్పులు, పాటించాల్సిన పద్ధతులపై హోమియో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీవాణి అవగాహన కల్పించారు. అబాది రామగుండంలోని హైస్కూల్, ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన పోషణ్ పక్వాడా అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ఫార్మాసిస్టు నిర్మల, యోగా శిక్షకురాలు హసీనా, సబార్డినేట్ నారాయణ, హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్‌ఎం.వెంకటరెడ్డి, పీఎస్ హెచ్‌ఎం.రాంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ చౌరస్తా అంబేడ్కర్ విగ్రహం వద్ద మంగళవారం ఆర్జీ–2 ఏరియా ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మేడే పోస్టర్ ఆవిష్కరించారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ అన్నివర్గాల కార్మికులు మేడే విజయవంతం చేయాలని కోరారు. నాయకులు పవన్, మల్లికార్జున్, చంద్రగిరి, లింగయ్య, అనసూయ, బాబు, పద్మ, రాజమణి, లక్ష్మి, వినోద్, సదానందం పాల్గొన్నారు.

రహదారిపై గుంతలు పూడ్చివేత



పాలకుర్తి: మండల పరిధిలోని గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిపై గుంతలను మంగళవారం బసంత్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో పూడ్చివేశారు. స్థానిక కుకుమపల్లి గ్రామ కూడలిని ఆనుకుని ఉన్న మూలమలుపు వద్ద రోడ్డుపై ఏర్పడిన భారీగుంతలతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పరిస్థితిని గమనించిన ఎస్సై స్వామి తన సిబ్బందితో కలిసి గుంతలను పూడ్చివేయించారు.

లెనిన్ జయంతి

గోదావరిఖని: స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో మంగళవారం లెనిన్ జయంతి నిర్వహించారు. జెండా ఎగురవేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు ఐ.కృష్ణ, నరేశ్, బి.అశోక్, చిలుక శంకర్, ఐ.రాజేశం, కొల్లూరి మల్లేశ్, పైడిపల్లి రమేశ్, కొండ్ర మొగిలి, ఎడ్ల రవికుమార్, సమ్మెట తిరుపతి, వెంకటస్వామి, రమేశ్, సదయ్య, పోచయ్య, నారాయణ, ప్రవీణ్, ప్రేమ్‌కుమార్, లక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

పేద ముస్లింలకు మేలు చేసేందుకే వక్ఫ్ చట్ట సవరణ

పెద్దపల్లిరూరల్: సమాజంలోని నిరుపేద కుటుంబాలకు చెందిన ముస్లింలకు మేలు జరిగేందుకు కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ చేసిందని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. పెద్దపల్లిలో మంగళవారం జనజాగరణ్ అభియాన్ కమిటీ కన్వీనర్ ఠాకూర్ రాంసింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బీజేపీపై విషప్రచారం చేస్తూ వైషమ్యాలను రెచ్చగొట్టేందుకు యత్నిస్తున్నాయని విమర్శించారు. నాయకులు కడారి అశోక్‌రావు, ఫహీం, వెంకటేశ్, పల్లె సదానందం, ఓదెలు, పర్శ సమ్మయ్య, పుట్ట రవి, జంగ చక్రధర్‌రెడ్డి, తిరుపతి, కుమార్, సోడాబాబు, సంతోష్, దిలీప్, రమేశ్ ఉన్నారు.

దేశవ్యాప్త సమ్మెకు సమాయత్తం కావాలి

ధర్మారం: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో మంగళవారం సంఘం అధ్యక్షుడు ఆకుల రాజయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు హాజరై మాట్లాడారు. వచ్చే నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్, మండల అధ్యక్షుడు ఆకుల రాజయ్య, నాయకులు వడ్కాపురం శ్రీనివాస్, నర్సయ్య, రాగుల మల్లేశం, కుమార్, గంగాధర్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థుల సత్తా

రాష్ట్ర ప్రభుత్వం మంగళశారం విడుదల చేసిన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు సత్తాచాటారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా మార్కులు సాధించారు.



జాహ్నవి



కొయ్యడ శ్రావణి

పెద్దపల్లి రూరల్: పెద్దపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో ఫస్టియర్ ఇంటర్‌లో 24మంది, సెకండియర్‌లో 21 మంది, వొకేషనల్ కోర్సుల్లో 36మంది ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ ఎంపీసీలో రత్నకుమారి 872, సీఈసీలో మహబూబా 789, ఫస్టియర్ సీఈసీలో కె.శ్రావణి 453, సర్వత్ జహాఅర 442 మార్కులు, హెచ్‌ఈసీలో జాహ్నవి 476, అంజలి 439మార్కులు సాధించారు.



అనువర్ష



కొండా అర్చన

కాల్వశ్రీ రాంపూర్: మండల కేంద్రానికి చెందిన కేజీబీవీ ఎంపీహెచ్ డబ్ల్యూ సెకండ్ ఇయర్ విద్యార్థిని కొండా అర్చన 973, బి.శ్రీవాణి 965, మల్యాల మోడల్ స్కూల్‌కు చెందిన బైపీసీ సెకండ్ ఇయర్ విద్యార్థిని లింగాల అనువర్ష 944, ఎంపీసీ సెకండ్ ఇయర్ విద్యార్థిని వి.రాజశ్రీకి 910 మార్కులు సాధించారు. మల్యాల మోడల్ స్కూల్ ఫస్ట్ ఇయర్‌లో 27.5శాతం, సెకండ్ ఇయర్‌లో 69.11శాతం ఉత్తీర్ణత నమోదైంది. కాలశ్రీరాంపూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఫస్ట్ ఇయర్‌లో 29శాతం, సెకండ్ ఇయర్‌లో 36శాతం, కేజీబీవీలో 81శాతం ఉత్తీర్ణత నమోదైంది.



పావని



అక్షిత



విస్వక్ష



కె.శృతి

రామగుండం: రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 47మంది ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్‌లో 43మంది ఉత్తీర్ణత సాధించారు. అంతర్గాం మండల పరిధిలోని ఎల్లంపల్లి కేజీబీవీలో ఇంటర్ ఫస్టియర్‌లో 49మంది, సెకండియర్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రత్యేకాధికారి తౌటం కల్పన తెలిపారు. ఫస్టియర్ ఎంపీసీలో ఆరుముళ్ల వైష్ణవి (465), బైపీసీలో గుంజపడుగు శ్రీనందిని (432),



టి.శ్రావణి



మాతంగి స్వాతి

సెకండియర్ ఎంపీసీ అడప పావని 956, బైపీసీ చెరుకుతోట అక్షిత 961 మార్కులు సాధించారు. లింగాపూర్ ఆదర్శ విద్యాలయం ఇంటర్ ఫస్టియర్‌లో 69శాతం ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరంలో 91మంది ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో విస్వక్ష 466, సెకండియర్ ఎంపీసీలో కె.శృతి 987, బైపీసీ ఎస్.దీక్షిత 947, సీఈసీ ఎస్.స్ఫూర్తి 960 మార్కులు సాధించారు. రామగుండం సోషల్ వెల్ఫేర్‌లో సెకండియర్ బైపీసీ టి.శ్రావణి 985, ఎంపీసీ కె.అక్షర 941, ఫస్టియర్ ఎంపీసీలో ఆర్.శ్రీఅంజలి 446, బైపీసీ ఎస్.అమృతవర్షిణి 423 మార్కులు సాధించారు. సెకండియర్ ఫలితాల్లో వందశాతం, ఫస్టియర్ ఫలితాల్లో 95శాతం ఉత్తీర్ణత సాధించారు. రామగుండం కేజీబీవీలో ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో 66మంది, సెకండియర్‌లో 66మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ ఎంపీసీలో మాతంగి స్వాతి 972, బైపీసీలో ఎనగందుల నవ్యశ్రీ 982 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో కె.వైష్ణవి 453, బైపీసీలో జి.అక్షిత 433 మార్కులు సాధించారు.



జి.అశ్విత



జి.సాయిప్రియ



తాడూరి కావ్య



ఐలి అమూల్య

ముత్తారం: మండలంలోని ధర్యపూర్ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. ఫస్ట్ ఇయర్‌లో 68.7శాతం, సెకండ్ ఇయర్‌లో 87.3శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో ఆర్.స్పందన 460, ఎ.జేసీసా శ్రాలివా 460, కె.సింధూజ 459, ఎ.అక్షయ 454, కె.జెస్విత్ 452, ఇ.నేహా 451మార్కులతో టాపర్లుగా నిలిచారు. బైపీసీలో ఎం.నిహారిక 432, ఎ.అక్షిత 424, పి.అంజలి 415 మార్కులు సాధించారు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో జి.అశ్విత 964, ఆర్.శ్రావణి 948 మార్కులు సాధించారు. సీఈసీలో ఎ.జానవి 938మార్కులు సాధించారు. ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇయర్‌లో 69.38శాతం, సెకండ్ ఇయర్‌లో 67.44శాతం ఉత్తీర్ణత సాధించారు. ముత్తారం కస్తూర్బాలో ఎంపీహెచ్‌డబ్ల్యూలో ఫస్ట్, సెకండ్ ఇయర్‌లో 100శాతం, సీఈసీ ఫస్ట్ ఇయర్‌లో 53శాతం, సెకండ్ ఇయర్‌లో 98శాతంతో బాలికలు ఉత్తీర్ణత సాధించారు. , ఎంపీహెచ్‌డబ్ల్యూలో ఐలి అమూల్య 962 మార్కులు సాధించారు.



సంజన



మైథిలి వర్ష



సుష్మ



స్వప్న



అక్షిత



సన్నిత

సుల్తానాబాద్ రూరల్: మండలంలోని గర్రెపల్లి మోడల్ స్కూల్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎస్.స్వప్న 984, బైపీసీలో అక్షిత 953, సీఈసీలో శ్రేయ 947, మొదటి సంవత్సరం ఎంపీసీలో అక్షిత 461, బైపీసీలో శిరీష 434, సీఈసీలో సన్నిత 479 మార్కులు సాధించారు. మండలంలోని కస్తూర్బా బాలికల కళాశాల ద్వితీయ సంవత్సరంలో సీఈసీలో వైష్ణవి 959, ఎంపీహెచ్‌డబ్ల్యూలో సాయిప్రియ 981, మొదటి సంవత్సరం సీఈసీలో శ్రీజ 456, ఎంపీహెచ్‌డబ్ల్యూలో సౌమ్య, సంజన 494 మార్కులు సాధించారు. 97శాతం ఉత్తీర్ణత సాధించారు. సుల్తానాబాద్ మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో ద్వితీయ సంవత్సరంలో సంజన 975, జి.సుష్మ 954, సీహెచ్ మైథిలివర్ష 956, హెచ్‌ఈసీలో జి.సుహాసిని 966, జి.తేజశ్విని 816, సీఈసీ మొదటి సంవత్సరంలో కీర్తన 486, గాయత్రి471, హెచ్‌ఈసీలో శ్రీవాణి 469, అక్షిత 454 మార్కులు సాధించారు.



అరికిల్ల వైష్ణవి



చాట్ల శ్రీనిధి

కమాన్‌పూర్: కమాన్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ ఫలితాల్లో 95.38శాతం, ద్వితీయ ఫలితాల్లో 89శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఎంపీసీ ద్వితీయలో అరికిల్ల వైష్ణవి 960, బైపీసీ ద్వితీయలో దండె రక్షిత 928, సీఈసీ ప్రథమలో చాట్ల శ్రీనిధి 462 మార్కులు సాధించారు.



ఎండీ అమాన్

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్‌లోని తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో 83.3శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఎంపీసీలో ఎండీ గఫూర్ 981, అజారుద్దీన్ 968, ఎస్.అజయ్ 985, బైపీసీలో ఎండీ అమాన్ 972, అబ్దుల్ షౌకాత్ 969, అషర్ ఖాన్ 963, ఎంపీసీ ఫస్టియర్‌లో ఎండీ షాబాజ్ 455, ఎండీ అఫ్నాన్ 431 మార్కులు సాధించారు.



మేకల దివ్య



కె.మాళవిక



జి.రవళి

జూలపల్లి: జూలపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండియర్ ఎంపీసీలో జి.రవళి 962, బైపీసీలో కె.అక్షయ 931 మార్కులు సాధించారు. పెద్దాపూర్ ఆదర్శ విద్యాలయం నుంచి సెకండియర్ బైపీసీలో కె.మాళవిక 960, నందిని 920 మార్కులు సాధించారు. తేలుకుంట కస్తుర్బాలో సెకండియర్ ఎంపీసీలో మేకల దివ్య 989, బైపీసీలో కలువల దివ్య, జూపాక దివ్య 972 మార్కులు సాధించారు.

ఓదెల: ఓదెల ప్రభుత్వ జూనియర్, మోడల్, కస్తూర్బా బాలికల కళాశాలల్లో ప్రథమ సంవత్సరంలో 56శాతం, సెకండ్ ఇయర్‌లో 86శాతం పాసయ్యారు.



మధుమిత



రిజా మెహరోస్



ప్రసాద్ రియా



అక్షర

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం టీటీఎస్‌లోని సచ్‌దేవ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ జూనియర్ కాలేజీకి చెందిన ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఆర్.మధుమిత 463, ద్వితీయ సంవత్సరం బైపీసీలో రిజా మెహరోస్ 963, సీఈసీ ప్రథమ సంవత్సరంలో ప్రసాద్ రియా453, ద్వితీయ సంవత్సరం సీఈసీలో ఆర్.శౌహిష్నరెడ్డి 915, ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో బి.అక్షర 462 మార్కులు సాధించారు.

సుల్తానాబాద్: ఎంపీసీ సెకండ్‌ఇయర్ టాపర్ నవీన్ కుమార్ 980, శ్రీవాణి 971, గణేశ్ 950, బైపీసీ సెకండియర్ అభిషేక్ 960, హెచ్‌ఈసీలో నందిని 882, సీఈసీలో విజయ్781, ఒకేషనల్‌లో సిద్ధార్థ 942, మణిచందర్ 879, ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో భవానీ 460, అక్షయ 450, బైపీసీలో సాయితేజ 333, హెచ్‌ఈసీలో 425, సీఈసీలో ప్రసన్న 420, ఒకేషనల్‌లో పార్థు 441 మార్కులు సాధించారు.

ధర్మారం: మండలంలోని నందిమేడారం బాలుర గురుకుల విద్యాలయంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వందశాతం, మొదటి సంవత్సరం విద్యార్థులు 96శాతం ఉత్తర్ణత సాధించారు. మల్లాపూర్ బాలికల గురుకులం విద్యాలయంలో ద్వితీయ సంవత్సరంలో 99శాతం, ఫస్టియర్‌లో 98శాతం, మేడారం బాలికల విద్యాలయంలో ద్వితీయ సంవత్సరంలో 95శాతం, ఫస్టియర్‌లో 91శాతం ఉత్తీర్ణత సాధించారు. ధర్మారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 42శాతం, ఫస్టియర్‌లో 57శాతం ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణ మోడల్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 84శాతం, ఫస్టియర్‌లో 57శాతం ఉత్తీర్ణత సాధించారు.

గోదావరిఖనిటౌన్: ఇంటర్ ఫలితాలలో స్థానిక జనగామకు చెందిన ఆకుల లక్ష్మీహాసిని ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 468 మార్కులు సాధించింది.



లక్ష్మీహాసిని

గోదావరిఖనిటౌన్: నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎంపీసీ సెకండియర్‌లో ఆస్ర కరీనా 980మార్కులు, సీఈసీలో ఎండీ సధాగని 951, కె.స్ఫూర్తి హెచ్‌ఈసీలో 978 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో టి.అక్షిత 433 మార్కులు, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఎంపీసీ ఫస్టియర్‌లో తన్వీర్ బాబాషేక్ 445, స్థానిక సప్తగిరికాలనీలోని మహాత్మా జ్యోతిరావుపూలే బాలుర కళాశాలలో ఎంపీసీ ఫస్టియర్‌లో మెండె రవితేజ 464 మార్కులు, బాలికల కళాశాలలో ఎంపీసీ సెకండియర్‌లో బి.అక్షిత 988, సీఈసీలో ఆంక్ష, కె.సాహిత్య 957, ఎంపీసీ ఫస్టియర్‌లో ఎల్.సిరి 466, బైపీసీలో పి.శ్రీవాణి 432, సీఈసీలో బి.శివాణి 437 మార్కులు సాధించారు. రమేశ్‌నగర్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే (గుంజపడుగు) బాలికల కళాశాలలో ఎంపీసీ సెకండియర్‌లో బి.హాసిని 986, బైపీసీలో ఆర్.రేష్మలత 981, ఎంపీసీ ఫస్టియర్‌లో పి.గీతిక, ఎస్.సాత్విక 463, బైపీసీ ఫస్టియర్‌లో జె.వర్షిణి 425 మార్కులు సాధించారు.



శ్రీజ

మంథని: మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో గుండోజు శ్రీజ 465, హారికశ్రీ 453, పెండ్యాల శ్రీనిధి, సిరి చందన 449, అక్షయ మహాలక్ష్మి 449 మార్కులు సాధించారు. బైపీసీ ఫస్టియర్‌లో సుధేష్ణ 394, ద్వితీయ సంవత్సరం సీఈసీలో కోడెల అపర్ణ 903, ఎంపీసీలో శ్రీజ 886, బైపీసీలో హరిణి 837 మార్కులు సాధించారు. మంథని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఎంపీసీ ఫస్టియర్‌లో నూనె మహేశ్‌కుమార్ 450 మార్కులు సాధించాడు. ద్వితీయ సంవత్సరంలో కోలేటి అభినవ్ 958, జె.ఆదిత్య బైపీసీ ద్వితీయ సంవత్సరంలో 966 మార్కులు సాధించారు. మంథని బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీలో 100శాతం, బైపీసీలో 95.4శాతం, రెండో సంవత్సరం ఎంపీసీలో 80శాతం, బైపీసీలో 93.3 శాతం ఉత్తీర్ణత సాధించారు.

సంక్షిప్త వార్తలు

• కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో కార్మికులకు అన్యాయం

గోదావరిఖని: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరుతో కార్మికులకు అన్యాయం జరుగుతోందని టీబీజీకేఎస్ ఆర్జీ–2 ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ అన్నారు. ఏరియాలోని అన్ని గనులపై మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించి ఆయా గనుల అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని, గనుల వేలం వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్, ఐ.సత్యం, బేతి చంద్రయ్య, చల్లా రవీందర్‌రెడ్డి, అబ్బు శ్రీనివాసరెడ్డి, చేల్పూరి సతీశ్, మామిడి తిరుపతి, అనిల్‌రెడ్డి, రవితేజ, డి.సురేందర్, శ్రీనాథ్, వెంకటేశ్, దాసరి శ్రీనివాస్, హరిప్రసాద్, తిరుపతి పాల్గొన్నారు.

• మంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

పాలకుర్తి: మండలంలోని కన్నాల, రాణాపూర్ గ్రామాలకు చెందిన గీత కార్మికులు మంగళవారం డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

• సైబర్ నేరాల నియంత్రణకు సంప్రదించాలి

జ్యోతినగర్: సైబర్ నేరాల నియంత్రణకు 1930 నంబర్‌ను సంప్రదించాలని రామగుండం కమిషనరేట్ షీటీం ఇన్‌చార్జి ఎస్సై లావణ్య అన్నారు. ఎన్టీపీసీ రామగుండం పర్మినెంట్ టౌన్‌షిప్ కేంద్రియ విద్యాలయంలో మంగళవారం మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్‌పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. షీటీం సభ్యులు స్నేహలత, సురేశ్, మౌనిక, ప్రిన్సిపాల్ శోభన్‌బాబు పాల్గొన్నారు.

• పాఠశాలల్లో వసతుల పరిశీలన

సుల్తానాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులపై కరీంనగర్‌లోని డైట్ కాలేజీ శిక్షణ ఉపాధ్యాయులు జ్యోతి, కళ్యాణి, జీవనజ్యోతి మంగళవారం పరిశీలించారు. మండల విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య వారిని సన్మానించారు.

• ప్రభుత్వ అనుమతి పొందిన స్కూళ్లలోనే చేర్పించాలి

పెద్దపల్లిరూరల్: తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించాలనుకుంటే కచ్చితంగా ప్రభుత్వ గుర్తింపు పొందిన స్కూళ్లనే ఎంపిక చేసుకోవాలని పెద్దపల్లి ఎంఈవో సురేంద్రకుమార్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించామని, సుశిక్షితులైన ఉపాధ్యాయులతో బోధన ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందించడంతోపాటు మధ్యాహ్న భోజనం కూడా అందిస్తారని వివరించారు.

ఆ పాఠశాలలకు గుర్తింపు లేదు..

పెద్దపల్లి మండలంలో లిటిల్ క్రియేషన్స్, బచ్‌పన్ పాఠశాలలకు ప్రస్తుత విద్యాసంవత్సరానికి ఎలాంటి అనుమతి ఇవ్వలేదని ఎంఈవో సురేందర్‌కుమార్ తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఆ పాఠశాలల్లో చేర్పించి నష్టపోవద్దన్నారు.

• యువత చూపు బీజేపీ వైపు

ఓదెల: బీజేపీ వైపు యువత చూస్తోందని బీజేపీ మండల ఇన్‌చార్జి కొమ్ము తిరుపతియాదవ్ అన్నారు. మండలంలోని ఉప్పరపల్లె, కొలనూర్, హరిపురం గ్రామాల్లో మంగళవారం బూత్ కమిటీ సమావేశాలు జరిగాయి. ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నాయకులు గోపు మల్లారెడ్డి, పుల్ల సదయ్యగౌడ్, కలకొండ సంపత్‌రెడ్డి, చినాల సుమన్, కారెంగుల నవీన్, తాజ్ పాల్గొన్నారు.

• హత్యాయత్నంపై కేసు నమోదు

యైటింక్లయిన్‌కాలనీ: ప్రేమ వ్యవహారంలో ఓ యువకుడిని కత్తితో దాడి చేసి హత్య చేయడానికి ప్రయత్నించిన వ్యక్తిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు గోదావరిఖని టూటౌన్ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోదావరిఖనికి చెందిన రాకేశ్(26) సింగరేణిలో ప్రైవేట్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఇతనికి జనగామ గ్రామానికి చెందిన ఓ యువతితో పరిచయం ఏర్పడింది. రాకేశ్ సదరు యువతిని ప్రేమిస్తున్నట్లు తెలపగా, ప్రేమ వద్దని స్నేహితులుగానే ఉందామని యువతి తెలిపింది. ఈక్రమంలో రాకేశ్ తన స్నేహితుడైన రాజు (25)కు యువతిని పరిచయం చేశాడు. తన స్నేహితురాలు తనను కాదని రాజుతో ఫోన్‌లో మాట్లాడుతోందని భావించిన రాకేశ్ సదరు యువతి సిమ్‌కార్డు లాక్కొని ఈనెల20న తన స్నేహితుడికి లామె సిమ్‌కార్డు నుంచి మెసేజ్ చేశాడు. జనగామ గ్రామ శివారులోకి రావాలంటూ ఫోన్‌లో సందేశం పంపాడు. ఇది నమ్మిన రాజు గ్రామశివారుకు రాగా రాకేశ్ తన వెంట తెచ్చుకున్న కత్తితో దాడిచేసి గాయపరిచాడు. తీవ్రంగా గాయపడ్డ రాజును చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితుడి మేనమామ రమేశ్ ఫిర్యాదు మేరకు రాకేశ్‌పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు టూటౌన్ ఎస్సై సురేశ్ పేర్కొన్నారు.

• ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

కమాన్‌పూర్: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు ఎంఈవో విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని నాగారం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం శ్రవణ్‌కుమార్, ఉపాధ్యాయులు మల్లేశ్ గోదారి, లక్ష్మీరాజం, మాధవి, రమేశ్, రవికుమార్ పాల్గొన్నారు.

• జాఫర్‌ఖాన్‌పేటలో బడిబాట

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని జాఫర్‌ఖాన్‌పేటలో మంగళవారం ఎంఈవో నేతృత్వంలో ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాల పనితీరు, సౌకర్యాలు, ఉపాధ్యాయుల బోధన, నాణ్యమైన భోజనం, మౌలిక వసతుల కల్పన తదితర విషయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు తమ పిల్ల లను సర్కార్ స్కూళ్లో చేర్పించాలని ఎంఈవో మహేశ్‌కుమార్ పిలుపునిచ్చారు. పలువురు హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానం అభివృద్ధి చేస్తా



వినతిపత్రం ఇస్తున్న ఒగ్గు పూజారులు

ఓదెల: ప్రముఖ శైవక్షేత్రమైన ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తానని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సమక్షంలో మంగళవారం ఓదెల మల్లన్న ఆలయ ఒగ్గుపూజారుల సంఘం ప్రతినిధులు మొగిలి సంపత్(చిరంజీవి), చేరాలు హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రికి వినతిపత్రం సమర్పించారు. ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానంలో చాలా ఏళ్లుగా పెండింగులో సమస్యలు పరిష్కరించాలని విన్నవించగా మంత్రి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఓదెల మల్లన్నను నిత్యం వేలసంఖ్యలో భక్తులు దర్శించుకుంటారని, భక్తులకు సరిపడా గదులు, సత్రాలు, మూత్రశాలలు, మరగుదొడ్లు నిర్మించాలని విన్నవించారు. వాటిని పరిష్కారిస్తానని మంత్రి హామీ ఇచ్చారని వారు చెప్పారు.

రాజాపూర్‌ను నిర్వాసిత గ్రామంగా ప్రకటించండి



కలెక్టర్‌కు తమ సమస్యలు తెలుపుతున్న గ్రామస్తులు

రామగిరి: ఆర్జీ–3 పరిధిలోని ఓసీపీ–2 బ్లాస్టింగ్‌తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రాజాపూర్ గ్రామాన్ని నిర్వాసిత గ్రామంగా ప్రకటించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. మండలంలోని రాజాపూర్‌లో కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం పర్యటించి సమస్యలపై గ్రామస్తులతో చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని, 88 ఎకరాల భూమిలో భాగంగా 24 ఎకరాలు అవార్డు పాస్ అయిందన్నారు. 88 ఎకరాల భూమిని సింగరేణి సంస్థ స్వాధీనం చేసుకున్న అనంతరం గ్రామ సమస్యలపై చర్చిద్దామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో భూసేకరణ నిలిపివేసే ప్రసక్తి లేదన్నారు. గ్రామాన్ని స్వాధీనం చేసుకుని పునరావాసం కల్పించాలని గ్రామస్తులు కలెక్టర్‌కు విన్నవించారు. పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, గోదావరిఖని, మంథని సీఐలు ప్రసాద్‌రావు, రాజుగౌడ్, ఎస్సైలు చంద్రకుమార్, రమేశ్, ప్రసాద్, దివ్య, రాణి, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

సింగరేణిలో కారుణ్య నియామక పత్రాలు అందజేత



నియామక పత్రం అందిస్తున్న జీఎం సుధాకర్‌రావు

రామగిరి: ఆర్జీ–3 ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో మెడికల్ ఇన్వాలిడేషన్, పలువురు మృతి చెందగా వారి పిల్లలు 8మందికి ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావు కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేశారు. అనంతరం జీఎం మాట్లాడుతూ సూపర్‌వైజర్ల ఆదేశాలు పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, సాయికృష్ణ, పర్సనల్ మేనేజర్ బి.సుదర్శనం, డీవైపీఎం సునీల్‌ప్రసాద్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

సుల్తానాబాద్‌రూరల్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ అన్నారు. సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పెరుకపల్లి, మియాపూర్, చిన్నబొంకూర్, రెబ్బల్‌దేవ్‌పల్లిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఏఎంసీ చైర్మన్ ప్రకాశ్‌రావుతో కలిసి గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రారంభించారు.

ట్రినిటిలో ఫేర్‌వెల్ డే



నృత్యం చేస్తున్న విద్యార్థులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం కాసులపల్లిలోని ట్రినిటి ఉన్నత పాఠశాలలో మంగళవారం ఫేర్‌వెల్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. బీఈడీ ఇన్‌చార్జి బుర్ర తిరుపతి, పాఠశాల హెచ్‌ఎం బాపురెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

సంస్థ భవిష్యత్ కోసం నూతన గనులు కావాలి

22జీడీకే09: వినతిపత్రం అందజేస్తున్న శంకర్

గోదావరిఖని: సంస్థ భవిష్యత్ కోసం నూతన బొగ్గు గనులు తప్పనిసరి అని ఆర్జీ–1 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శంకర్ అన్నారు. జీడీకే–2వ గనిలో మంగళవారం ఆయన అధికారికి వినతిపత్రం అందజేశారు. సంస్థ పరిరక్షణ, నూతన బొగ్గు గనుల ఏర్పాటు కోసం కార్మిక వర్గం ఉద్యమించాలన్నారు. సింగరేణిలో మెడికల్ రెఫరల్ విధానాన్ని సులభతరం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పొలాడి శ్రీనివాసరావు, దూట శేషగిరి, మీస రాజు, ఉప్పులేటి తిరుపతి, భాస్కర్, దేవేందర్, నరేశ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటం



మాట్లాడుతున్న శంకర్‌నాయక్

గోదావరిఖని: సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో రాజీలేకుండా ముందుకు సాగుతున్నామని ఆర్జీ–2 ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు బదావత్ శంకర్‌నాయక్ అన్నారు. ఓసీపీ–3 సీహెచ్‌పీని ఆయన మంగళవారం సందర్శించి కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గనులపై ఎలాంటి సమస్యలున్నా తనకు తెలియజేస్తే స్పందిస్తామన్నారు. కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు దశరథం, అనుమాండ్ల నవీన్‌కుమార్, ప్రణయ్‌భాస్కర్, రవికుమార్, రాజమౌళి, లక్ష్మణ మూర్తి, సురేశ్, తిరుపతి, కోటేశ్వర్‌రావు, సదానందం పాల్గొన్నారు.